క్లుప్తంగా

అలరించిన 'వీడ్కోలు'

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల వీడ్కోలు పార్టీని స్థానిక పీఎస్ గార్డెన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, హెచ్‌వోడీలు వీరస్వామి, రాజన్న, సుజయ్ అనిల్‌కుమార్, అధ్యాపకులు శ్రీనివాస్, ప్రవీణ్, రామేశ్వర్ రెడ్డి, సుధాకర్, విజయలక్ష్మి, క్రాంతికుమార్, సంగీత, హేమలత, కుమారస్వామి, వెంకటపతి రాజు, మురళి కృష్ణ, సంతోశ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యపై అవగాహన

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాలిసెట్ ఇన్‌చార్జి మురళి మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ డిప్లమా ద్వారా త్వరగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. డిప్లమాలో 24 రకాల ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం ఉంటుందన్నారు. విద్యార్థులు సాంకేతిక విద్య వైపు కూడా దృష్టి సారిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో గజానంద్, లింగేశ్వర్ పాల్గొన్నారు.

కంప్యూటర్ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: చదువుతో పాటు విద్యార్థులు కంప్యూటర్ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రత్యేకాధికారి ప్రశాంత్ రెడ్డిలు అన్నారు. వ్యాపారవేత్తలు ఫిరోజ్ తరాని సోదరులు శనివారం కంప్యూటర్‌తో పాటు ప్రింటర్‌ను స్థానిక అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అందజేశారు. విద్యా అవసరాలను గుర్తించి విద్యార్థులకు కంప్యూటర్ సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం దాతలు తరానీ సోదరులు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతీ విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానం అత్యవసరమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, శకుంతల, ప్రశాంత్ కుమార్, హర్షిత్ కుమార్, దత్తు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి

ఆదిలాబాద్‌టౌన్: చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మార్య రోజ్, మేనేజర్ లిజాండోలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్‌లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. విద్యార్థులు తయారు చేసిన వంటకాలు, ఇతర వస్తువులను ప్రదర్శించి అమ్మకాలు చేపట్టారు. కార్యక్రమంలో పీడీ వినోద్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, సారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి

ఆదిలాబాద్‌టౌన్: ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. కళాశాలలో గెస్ట్ లెక్చర్‌గా విధులు నిర్వహిస్తున్న గుగ్లోత్ ప్రవీణ్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎన్నిక కావడంతో శనివారం కళాశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. టీజీటీ, పీజీటీ, గురుకుల జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఎన్నిక కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కళాశాల లెక్చరర్లు జాకిర్ హుస్సేన్, సంతోష్, అనిత, రఘునాథ్, విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సులో కాంగ్రెస్ పట్టణ నాయకులు

కైలాస్‌నగర్: హైదరాబాద్ శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్‌లో శనివారం జరిగిన రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్రస్థాయి సదస్సులో పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ సంఘటన కార్యకర్తలు గుడిపల్లి నగేశ్, మానే శంకర్, అలీమ్, మహేందర్, సంతోష్, వెంకటేశ్వర్ హాజరయ్యారు. ధరణిపోర్టల్, భూదాన్, ప్రజాస్వామ్యంలో సమానత్వం, సాంఘిక న్యాయం, ఓటుహక్కు వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లుగా వారు పేర్కొన్నారు.

విద్యుత్ తీగలు అమర్చవద్దు


అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేశ్

బజార్‌హత్నూర్: అడవి జంతువుల బెడద నుంచి పంట రక్షణ కోసం విద్యుత్ తీగలను అమర్చవద్దని ఎస్సై నరేశ్ అన్నారు. శనివారం మండలంలోని జాతర్ల గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలు మర్చడం వలన వన్యప్రాణాలతో పాటు మనుషుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగోరావ్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపాదరావు జయంతి


తలమడుగు: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ


జైనథ్: నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

తలమడుగు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కలాణ లక్ష్మి రాజేశ్వర్, ఎంపీడీవో శేఖర్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జైనథ్: మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, సూపరింటెండెంట్ ముత్యంరావ్, ఎంపీటీసీ కొడిచర్ల సుదర్శన్, తుమ్మల వెంకట్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ఎల్టి వెంకట్ రెడ్డి, దిలీప్ పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో డీఆర్‌డీవో జి.సాయన్న, పరిపాలనాధికారి అందె గంగాధర్, ఉద్యోగులు, సిబ్బంది శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీపీఎంలు, ఏపీడీ తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అజాడే జయశ్రీ, ఎంపీడీవో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.


కైలాస్‌నగర్: నివాళులర్పిస్తున పీడీ సాయన్న, ఉద్యోగులు

వైభవంగా బ్రహ్మోత్సవాలు


కల్యాణానికి హాజరైన భక్తులు

తలమడుగు: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు కొనసాగిన బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఇందులో భాగంగా చివరి రోజు వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజాది కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, ఎంపీటీసీ చంటి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రత్నాకర్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, దేవన్న, రవీందర్, మాజీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


అవగాహన కల్పిస్తున్న క్షమాదేశ్‌పాండే

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఒక్లే పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రమిళ జైన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. ఈనెల 1 నుంచి 8 వరకు అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మండలంలోని బొందిడి గ్రామంలో శనివారం లింగ సమానత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలపై హింసను నిరోధించే హక్కులు, మహిళల టోల్ ఫ్రీ నంబర్ 181, 1098లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు సంగీత, సౌందర్య, అంగన్‌వాడీ టీచర్ అనసూయ, మహిళలు, కిశోర బాలికలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వంద రోజుల పని కల్పించాలి

నేరడిగొండ: ఉపాధిహామీ పథకంలో కూలీలకు వంద రోజులు పని కల్పించాలని ఎంపీడీవో రాజీవ్‌ర్ అన్నారు. శనివారం మండలంలోని లఖంపూర్ గ్రామంలోని వ్యవసాయ భూముల్లో ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న నీటికుంట పనులను పరిశీలించారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని సూచించారు. తాగునీరు, నీడ వసతి, ఓఆర్‌ఎస్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత టీఏలు, ఎఫ్ఏలను ఆదేశించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో వసంత్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ లత పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

నేరడిగొండ: పీఆర్టీయూ నేరడిగొండ కార్యవర్గాన్ని శనివారం ఎంఈవో కార్యాలయంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా ఆడే విఠల్, మండల అధ్యక్షుడిగా జాదవ్ అంబారావు, ప్రధాన కార్యదర్శిగా రూపావత్ ప్రకాష్, ఆర్థిక కార్యదర్శిగా ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శిగా హీరాలాల్, కార్యదర్శులుగా మమతా, జైవంత్‌రావులను ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాలీ నేతలు

ఆదిలాబాద్‌రూరల్: మాలీలకు సామాజిక న్యాయం లభించాలని గత కొన్ని సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్నామని మాలీ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే శనివారం అన్నారు. 4న జిల్లాకు రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి మాలీల ఎస్టీ హోదా అంశం, ఇతర సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిల్లుప్రవేశపెట్టి ఎస్టీ హోదా కల్పించి తెలంగాణ మాలీలకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు సాంబన్న శేండే, అడ్వకేట్ ఉమేష్ రావు, ధోలే పాల్గొన్నారు.

సభ విజయవంతం చేయండి

తాంసి: ఈనెల 4న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో నిర్వహించే ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ కోరారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో పాటు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావుతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. కార్యకర్తలు, నాయకులు, రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, నాయకులు స్వామి, పోచమ్మ సంతోష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు మంత్రి సీతక్క రాక

బోథ్: బోథ్ మండల కేంద్రానికి స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదివారం రానున్న ట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్‌లో ఉదయం 10.30లకు బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలక వర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బోథ్: మండలంలోని వజ్జర్ గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ టికెట్‌ను ఆశిస్తున్న ఆత్రం భాస్కర్ శనివారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కోవ లక్ష్మణ్ పటేల్, ఆత్రం జైతు, ఆత్రం పురుషోత్తం, మెస్రం మాన్కు, సిడాం భుజంగ్‌రావ్, పురుషోత్తం పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు

ఇచ్చోడ: మండలంలోని మాదపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు షాదుల్లా శనివారం గాంధీభవన్‌లో ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్ష పదవి కోసం పార్టీ నాయకుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. గత కొన్నేండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తున్నానని తెలిపారు.

భూమిపూజ

బోథ్: మండలంలోని పట్నాపూర్ గ్రామంలో రూ.4 లక్షల 90 వేల నిధులతో నిర్మించే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మాజీ సర్పంచ్ పంద్రం సుగుణ శనివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కై లాస్ పటేల్, భీంరావ్,సిడం నారాయణ, అర్క రవీందర్, తొడసం గోపాల్, సోనేరావ్, మోహన్, లచ్చు, దశరథ్, దేవ్‌రావ్, లాలూరాం పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

నేరడిగొండ: మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రతీ శనివారం ఉదయం 8 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరుగుతుందన్నారు. సతీష్, నారాయణ స్వామి, శ్రీనివాస్, గోవర్ధన్, భూమన్న, రమణ, శ్రీకర్, సాబ్లే సంతోష్ సింగ్, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

బోథ్: సొనాలలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఫిబ్రవరి 22 రోజుల పనిదినాలకు పూర్తి రోజులు హాజరైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రడావు మధుసూదన్ శనివారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యాయులు గీతావాణి, శ్రావణి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

తాంసి: భీంపూర్ మండలంలోని అంతర్గాం గ్రామ సమీపంలో పెన్‌గంగ నది ఒడ్డున విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు మేకల బక్కన ఎద్దు పశుగ్రాసం కోసం పెన్‌గంగ నది వైపు వెళ్లింది. పశుగ్రాసం తింటున్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.70 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

మహిళలు అన్నిరంగాల్లో పురోగతి సాధించాలి

తాంసి: మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోని అన్నిరంగాల్లో పురోగతి సాధించాలని ఐసీడీఎస్ సీడీపీవో నర్సమ్మ అన్నారు. శనివారం భీంపూర్ మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మహిళల పెట్టుబడి పురోగతి వేగవంతం అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముంతాజ్, ఐకేపీ సీసీ దివాకర్, అంగన్‌వాడీ టీచర్లు వెంకటమ్మ, సుజాత, ప్రియ, మీరాబాయి పాల్గొన్నారు.

విరాళం

నార్నూర్: మండల కేంద్రంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శనివారం మాజీ జెడ్పీటీసీ రూపావంతి జ్ఞానోబా పుష్కర్ విద్యార్థులకు రూ.50 వేల విలువ చేసే ఫర్నీచర్‌ను విరాళంగా అందజేశారు. ఆమె వెంట ప్రధాన ఉపాధ్యాయుడు దుర్గే మిలింద్, ప్రకాష్ రాథోడ్, తదితరులు ఉన్నారు.

'హామీలు నెరవేర్చకుంటే బీజేపీకి బీఆర్‌ఎస్ గతే'


మాట్లాడుతున్న ముడుపు ప్రభాకర్‌రెడ్డి

ఎదులాపురం: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే బీఆర్‌ఎస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. జిల్లాకు రానున్న ప్రధాని మోదీ హామీలు నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించాలని, పత్తి అధికంగా పండించే ఈ ప్రాంతంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీ నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదమం 11 గంటలకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఐ, సీపీఐ ఎంఎల్, ఇతర ప్రజాసంఘాలతో కలిసి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపడుతామన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు నళినీరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్ కుమార్, కుంటాల రాములు, రమేశ్ పాల్గొన్నారు.

దళితబంధుపై పునః సమీక్షించాలి


నినాదాలు చేస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: దళితబంధు పథకాన్ని పునః సమీక్షించాలని అదే విధంగా మూడు పార్లమెంట్ సీట్లను మాలలకు కేటాయించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్‌లు కోరారు.. శనివారం మండల కేంద్రంలో జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని మాలలు ఆర్థికంగా వెనకబడి ఉన్నారని, వెంటనే దళితబంధుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోలించాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, జన్నారం మండల అధ్యక్షుడు బోట్ల భాగ్య, రావుసింగరే, భారత్ కాంబ్లే, రంజన బాయి, డాల్కలా యేసు, తిరుపతి, మేకల విజయ, దాసండ్ల భాగ్యలక్ష్మి, ఈశ్వరి, స్వర్ణ, గోస్కులా, రాజేశ్వరి పాల్గొన్నారు.

జీరో విద్యుత్ బిల్లు అందజేత


జీరో బిల్లు అందజేస్తున్న అధికారి దేవేందర్

జైనథ్: మండలంలోని భోరజ్ గ్రామంలో గృహజ్యోతి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్లు అందజేశారు. ఎన్‌పీడీసీఎల్ జనరల్ మేనేజర్ దేవేందర్ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. వినియోగదారులకు జీరో విద్యుత్ బిల్ గురించి అవగాహన కల్పించారు. ఆయన వెంట సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ దిగంబర్, డీఈలు ఈదన్న, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందించనుంది. ఇందులో భాగంగానే విద్యుత్ శాఖ అధికారులు జీరో బిల్లును జారీ చేస్తున్నారు. శనివారం మావల మండల కేంద్రంలో మావల జెడ్పీటీసీ నల్ల వనిత విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి వినియోగదారులకు జీరో బిల్లు రశీదును అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల విద్యుత్‌శాఖ అధికారి జనార్దన్‌రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఆదిలాబాద్‌టౌన్: గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎంఐఎం ముందుకు సాగుతుందని పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. ఎంఐఎం 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఐఎం అన్ని వర్గాల పార్టీ అని, పార్లమెంటులో అసదుద్దీన్ ఒవైసీ, రాష్ట్ర అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసీ ప్రజా సమస్యలపై గళం వినిపిస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు షాహనవాజ్, షకిల్ అహ్మద్, ఎండీ రోహిత్, అశోక్, సిరాజ్ ఖాద్రీ, ముదస్సిర్, అఫ్సర్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

ఇచ్చోడ: ఎయిడ్స్ ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తుందన్నారు. ప్రజలకు అవగాహన ఉన్నప్పుడే వ్యాధి భారిన పడకుండా అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సెకండ్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

ఇచ్చోడ: పోలియో రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీహెచ్‌వో బ్రహ్మానందంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నేడు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 25 కేంద్రాల ద్వారా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పీహెచ్‌ఎన్ రాజుబాయి, హెల్త్ అసిస్టెంట్లు రాథోడ్ కైలాస్, ఉత్తం, కళావతి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

2కే రన్ విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌టౌన్: ఒక్లే ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 5న నిర్వహించనున్న 2కే రన్‌ను విజయవంతం చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ బిన్నీకౌర్ అహ్లువాలియా కోరారు. శనివారం పాఠశాలలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. చిన్నారులు ఫోన్ అధికంగా వాడడంతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఉదయం 7 గంటలకు నిర్వహించే 2కే రన్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.

బీజేపీ ఎంపీ టికెట్ 'సోయం'కే ఇవ్వాలి


ఇచ్చోడ: మాట్లాడుతున్న కొడప నగేశ్

ఇచ్చోడ: ఆదిలాబాద్ బీజేపీ సిట్టింగ్ ఎంపీ సీటును సోయం బాపురావుకే కేటాయించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్ డిమాండ్ చేశారు. శనివారం ఇచ్చోడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీలు బీజేపీని ఆదరించడం తోనే ఆదిలాబాద్ స్థానం బీజేపీకి దక్కిందన్నారు. చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటే మళ్లీ సోయంను గెలిపించాలన్నారు. సమావేశంలో తుడుందెబ్బ నాయకులు మెస్రం దేవ్‌రావు, మాడావి భీంరావు, సిడాం మారుతి, ఆర్క జగదీశ్వర్, మాడావి పాండురంగ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఆదిలాబాద్ ఎంపీ టికెట్ సోయం బాపూరావుకే కేటాయించాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత 2019 ఎన్నికల్లో సోయం బాపూరావుకు టికెట్ కేటాయించడంతో భారీ మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు. బీజేపీ ఆయన ఆధ్వర్యంలోనే బలపడిందని, మళ్లీ ఎంపీ టికెట్‌ను సోకేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు మెస్రం నాగ్‌నాథ్, ఆర్క ఖమ్ము, సోయం రాందాస్, మెస్రం ఆనంద్‌రావ్, ఆత్రం అశోక్, సిడాం గుణవంత్‌రావ్, తుమ్రం లక్ష్మణ్, గేడం భారత్, మెస్రం జైరాం, సోయం మురారీ, భీంరావ్ పాల్గొన్నారు.

నేరడిగొండ: బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ టికెట్ సోయం బాపురావుకే కేటాయించాలని మండలంలోని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని రాయిసెంటర్ సర్‌మేడి ఆత్రం సోనేరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. లంబాడా సామాజిక వర్గానికి చెందిన సోయం బాపురావుకు ఎంపీ టికెట్ రావద్దని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మరోసారి ఎంపీ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో రాయిసెంటర్ సర్‌మేడి ఆత్రం సోనేరావు, తొడసం శంకర్, జుగ్నక్ సాంబన్న, యాదవ్‌రావు, కుమ్రం జంగు, పెరుమండ్ల గంగాధర్, ఆత్రం లక్ష్మణ్, కోట్నాక్ కోటేశ్వర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా


ధర్నా చేస్తున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని 16వ వార్డు భగత్‌సింగ్‌నగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాలనీవాసులు కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాల ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇక్కడ నివసించే వారు దళిత, గిరిజన నిరుపేదలేనని, ఎలాంటి అభివృద్ధి జరగకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. సీసీరోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి వసతి కల్పించాలని కోరారు. బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.